తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
23 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :





# దళారులను నమ్మి.. రైతులు మోసపోవద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి అక్టోబర్ 22 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందులో దాదాపు 100 కేంద్రాల్లో ధాన్యం రావడం మొదలైందన్నారు. కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతు న్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. మిగతా 4లో..

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక కృషి

### ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(జనం సాక్షి):** మత్స్యకారుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని నారాయ ణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణిక రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట పరిధిలోని కొండారెడ్డి పల్లి చెరువులో మత్స్య శాఖ ఆధ్వ ర్యంలో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని లక్ష 83 వేల చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జిల్లాకు మత్స్య శాఖ మంత్రి ఉండటం గర్వకారణమని అన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్న దని ఎమ్మెల్యే తెలిపారు. ముదిరాజుల అభి వృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో కంటే మిగతా 4లో..

# ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు




**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 22(జనం సాక్షి):** ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందిం చేందుకు తగిన చర్యలు తీసు కోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్ట ర్ వినీత్‌తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్‌గా తీసు కుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సమావేశంలో డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ 2023లో 31, 2024లో 34, 2025లో ఇప్పటిదాకా 13 ఎస్సీ ఎస్టీ కేసులు మిగతా 4లో..



# సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు

### - కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (జనం సాక్షి):** నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్‌లో బుధవారం సీసీఐ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, జిల్లా కలెక్టర్, పలు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మిగతా 8లో..

# కుర్చీ ఖాళీ

### - కనిపించని అధికారులు - సమయపాలన గాలికి



**శివ్వంపేట అక్టోబర్ 22 జనంసాక్షి :** ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న అధికారుల తీరులో మార్పు రావడం లేదు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యపూరితంగా వ్యవ హరించడం వలన ఈ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. మిగతా 8లో..

# చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- అందోల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- సంగారెడ్డి జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 22( జనం సాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. బుధవారం అందోల్ మార్కెట్ యార్డ్‌లో సంగారెడ్డి జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. సంగారెడ్డి జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధరకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యం పంటల సాగును ప్రోత్సహించేందుకు క్వింటాలుకు రూ.500 బోనస్‌ను అందిస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటలలో రైతుల ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామన్నారు. వరి ధాన్యాన్ని సహకార సంఘాలు, ఐకెపి, డీసీఎంఎస్‌లతో పాటు రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పిఓ) ద్వారా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వస్తే వారికీ అవకాశం కల్పించి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు. అందోల్ నియోజక వర్గం లో ప్రతి గ్రామంలో మిగతా 8లో..



## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**రేవల్లి, అక్టోబర్ 22 (జనంసాక్షి)**
గోపాల్ పేట్ మండలంలోని తాడిపర్తి గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే. వెంకటేశ్వర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి మాట్లాడుతూ పాడి రైతులందరూ కూడా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసుకొని పశువులు రోగాల బారిన పడకుండా పాడి సంపదను పెంచుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో 185 తెల్లని, 345 నల్లని పశువులకు టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎన్ శ్రీనివాసులు, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## ఖిల్లాలో కొమరం భీమ్ జయంతి వేడుకలు



**ఖిల్లా ఘనపురం అక్టోబర్ 22, (జనం సాక్షి)** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండు ఆవరణలో కొమురం భీమ్, జయంతి వేడుకలను కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దసర్ల భూమయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి,చెరక గోపాల్, సామజిక కార్యకర్త కమ్మరి గోపి, ఆర్టీసీ విజయకుమార్ , మాల గోపాల్, నారాయణ, మంగలి నరేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా గుణాన్ని చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ వెంకోజి

### మృతుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

**ఉర్కొండ అక్టోబర్ 22, (జనం సాక్షి)**
నాగర్ కర్నూలు జిల్లా ఉర్కొండ మండల కేంద్రానికి చెందిన గడ్డం మహేందర్ అనే యువకుడు గుండెపోటుతో వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకోజి మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితులు గమనించి ఆర్థికసహాయంతో పాటు, నిత్యవసర సరుకులు అందించి తన సేవా గుణాన్ని మరోసారి చాటుకోవడం జరిగింది. మండలంలో నిరుపేదలకు తన వంతు సహాయం చేస్తూ అందరి చేత శభాష్ పోలీస్ అనిపించుకుంటున్నారు.



# ప్రతి పక్షాలు అబద్దపు ప్రచారలు మానుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్



**ఖిల్లా ఘనపురం అక్టోబర్ 22 (జనం సాక్షి) :**
ఖిల్లా ఘనపురం బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఏక దొరనితో కాంగ్రెస్ ప్రభుత్వం విష ప్రచారం మానుకోవాలని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అబద్ధపు ప్రచారాలకు రెండు పార్టీలు తీరాలె పరని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ బుధవారం తన నివాసం ఏర్పాటు చేసిన సమావేశం అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు దిగజారుడు మాటలు మాట్లాడుతూ జరుగుతున్న అభివృద్ధిని చూసి, రబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో వారికి డిపాజిట్లు కూడా రావని ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వాక్యలు చేస్తూ పబ్బమ్ గడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కొలువుల ను సాధించిన అభ్యర్థులను కూడా లంచాలు ఇచ్చి ఉద్యోగాలు సంపాదించరని ప్రభుత్వంలో కొందరు లంచాలు తీసుకొని కొలువులను అమ్ముకున్నారుని లేని పోని ప్రాలబాలు సృష్టిస్తూ వారి సోషల్ మీడియాలో విశ్రుతంగా ప్రచారం చేస్తున్నారని ప్రజలకు లేని పోని అనుమానాలు కలిగించటానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ దసర, దీపావాలి పండుగ సందర్భంగా గ్రూప్ వన్ ద్వారా 563 మందికి కొలువులు, గ్రూప్ టు, ద్వారా 783 మందికి నియామక పత్రాలను అందించి కొలువులు సాధించిన అభ్యర్థుల కళ్ళల్లో ఆనందం నింపినా ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రకాష్ తెలిపారు. ఇప్పటి కైనా ప్రతి పక్ష పార్టీలు మా ప్రభుత్వంపై అనుచిత వాక్యలు మనుకోవాలని ఆయన తెలిపారు.

## గ్రూప్ 2 ఉద్యోగం పొందిన పూర్వ విద్యార్థికి ఘనా సన్మానం



**కృష్ణ, అక్టోబర్ 22 (జనం సాక్షి):** కృష్ణ మండలం మార్గదర్శి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో గుడెబల్లూరులో పూర్వ విద్యార్థి పంతిగి చంద్రశేఖర్ గ్రూప్ 2 ఫలితాలలో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఏ.ఎస్.ఓ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఉద్యోగానికి నియమకమైన, సందర్భంగా పాఠశాల యాజమాన్యం బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కూడా పాల్గొని పంతిగి చంద్ర శేఖర్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ డి నర్సింలు, పాఠశాల మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహ్లాద్ రెడ్డి, మాగనూరు మార్గదర్శి ప్రిన్సిపాల్ వరప్రసాద్ రెడ్డి, మార్గదర్శి పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు పూజారి లక్ష్మన్న, మార్గదర్శి ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ డి భీమ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయులు చైత్ర ,భవాని, రేణుక, మహేశ్వరి, నికిత, స్వాతి, ఊర్మిళ, లక్ష్మణ్, నవీన్ కుమార్ రెడ్డి. గ్రామ పెద్దలు, మజ్జిగ సురేష్, సోమ ప్రకాష్ , హుస్సేనప్ప, వాకిటి నారాయణ, పాల్గొన్నారు.

## వరి కొనుగోలు అవగాహన సదస్సు

**రేవల్లి, అక్టోబర్ 22 (జనంసాక్షి)**
గోపాల్ పేట మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు వానకాలము లో వరి కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గోపాల్ పేట మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు, ఐకెపి, పిఏసిఎస్ లకు సంబంధించిన వరి కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరి కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకోవలసిన చర్యలు, సన్న రకాలను గుర్తించే మైక్రో డయల్ మీటర్ పైన, వరిలో నాణ్యత ప్రమాణల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట మండల తహసీల్దారు తిలక్ రెడ్డి, వ్యవసాయ అధికారి కరుణశ్రీ, పిఏసిఎస్ సీఈవో రామ్మోహన్ పాల్గొన్నారు.



# స్వయం ఉపాధితో వృద్ధిలోకి రావాలి

### ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(జనం సాక్షి):** ప్రతి ఒక్కరు స్వయం ఉపాధితో వృద్ధిలోకి రావాలి అని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. బుధవారం నారాయణ పేట మండలం కోటకొండలో శ్రీ మిత్ర ఇండస్ట్రీస్ 4- టన్ రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం ఉపాధికి ప్రభుత్వం చేయుత నిస్తుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్,స్థానిక నాయకులు ప్రభంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పంపిణీ

**తూప్రాన్ అక్టోబర్ 22 (జనం సాక్షి):**
ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా తమ తండ్రి పేరున వాటర్ బాటిల్ అందించడం గొప్ప విషయం అని రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో ప్రైమరీ స్కూల్లో 150 మంది బడి పిల్లలకు బలరాం రాజిరెడ్డి గారి పిల్లలు జ్ఞాపకార్థంగా స్కూల్ పిల్లలకు స్టీల్ వాటర్ బాటిలను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి రాజిరెడ్డి గారి పిల్లలు కుమారుడు ,కుమార్తె నాయకులు ఎండి జావేద్ పాషా, వెంకట్ రెడ్డి ,శంకర్, కృష్ణారెడ్డి, తప్పేట శ్రీనివాస్, సోములు, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హస్మత్ రెడ్డి, ప్రభాకర్ యాదవ్, బంటి, స్కూల్ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## కల్వకుర్తి బిసి ఆధ్వర్యంలో ఎంఆర్‌ఓకు వినతి పత్రం అందజేత

**కల్వకుర్తి అక్టోబర్ 22(జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణంలో బిసి జేఏసి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలోని ఎమ్మార్వో కి 42 శాతం రిజర్వేషన్ సాధనకై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం నుండి బీసీ జేఏసీ నేతలు ర్యాలీగా ఎంఆర్ఓ ఆఫీస్ వద్దకు నినాదాలు చేసుకుంటూ వచ్చి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిసి జేఏసీ నేతలు సదానంద గౌడ్ రుక్కుల్ గౌడు, గోపాల్ మాట్లాడుతూ 42శాతం బీసీ రిజర్వేషన్స్ అమల వరకు స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరిం చాలని పిలుపునిచ్చారు. బిసి రిజర్వేషన్స్ సాధన కోసం మరో స్వాతంత్ర పోరాటం లా ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి గౌరవ ప్రధానమంత్రి, రాష్ట్రపతిని కలిసి బిసి రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కరెంటు రాజన్న మార్చల సురేష్ సుధాకర్ శ్రీనివాస్,రమేశ్ , భానుచందర్, బాబీ దేవ్ భగత్ సింగ్,సురేందర్ గౌడు సోమాజీ,రామకృష్ణ, ధారమని గణేష్ మొదలగు రువు బీసీ చేసినట్లు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అయ్యాయని తెలిపారు.వాటిలో 13 కేసులకు గాను 3 కేసులు చార్జిషీట్ కు రెడీగా ఉన్నాయని, మిగతావి విచా రణ దశలో ఉన్నాయనీ అన్నారు, మరి కొన్ని కేసులకు సంబంధించి డాక్యుమెంట్స్ రావాల్సి ఉందని తెలిపారు.ఎస్సీ ఎస్టీ కేసులకు సంబం ధించి బాధితులకు నష్టపరి హారం అందించడంలో బడ్జెట్ కారణంగా ఆలస్యం జరుగు తుందని సి సెక్షన్ అధికారిని రాణి దేవి జిల్లా కలెక్టర్‌కి తెలిపారు. బడ్జెట్ వచ్చిన వెంటనే రెండు వారాలకోసారి నష్టప రిహారం చెల్లించే విధంగా చూస్తామని ఆమె చెప్పారు. అలాగే ప్రతి నెలా జిల్లాలో పౌర హక్కుల దినం అవగా హన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. గత జూన్, జూలై, ఆగస్టు నెలల్లో 30 వ తేదీన పౌర హక్కుల దినం అవగాహన సదస్సులను నిర్వహించినట్లు డీఎస్పీ వివరించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లా డుతూ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీకి తమ పోలీసు శాఖ పరంగా పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.సమన్వయంతో ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు. మూడేళ్లలో మొత్తం 54 కేసు లకు సంబంధించిన నష్టపరి హారం డబ్బులు మంజూరు లేక అందించ లేకపోయామని సీ సెక్షన్ అధికారిని రాణి దేవి చెప్పారు. ఈ నెల 24 న కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రంలో, 25న నారాయణ పేట లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు 30 ఏళ్లు వయస్సు దాటిన మహి ళలు స్క్రీనింగ్ టెస్ట్ చేసుకో వాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. సమావేశంలో గిరిజన సంఘం నాయకులు కిష్ట్యా నాయక్ జిల్లా కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయించినా నేటికీ పనులు ప్రారంభం కాలేదని కలెక్టర్ కు దృష్టికి తీసుకువచ్చాడు. అలాగే మండలం లోని పేర పళ్ళ మీది తండా, కింది తండాలకు సరఫరా అయ్యే నీళ్లు సరిపోవడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చాడు. సమస్యను పరిష్కరించా లని కలెక్టర్ డీపీఓ ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ , జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, గిరిజన సంక్షేమాధికారి జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.




# సకల దేవతల నిలయమే గోమాత

- అనాకులం గోకులం గోశాలలో ఘనంగా శ్రీ సూక్త హెూమ సహిత గోవర్ధన పూజ
- రైతులు గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి
- పసుపుల గోశాల నిర్వాహకులు కోడంగల రఘుప్రసన్న భట్



**మక్తల్, అక్టోబర్ 22 (జనంసాక్షి)**

మఖ్తల్ మండలం పసుపుల గ్రామంలో అనాకులం గోకులం గోశాలలో శ్రీ సూక్త సహిత గోవర్ధన పూజ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ పశ్చిమాద్రి విరక్త మఠం పీఠాధిపతులు శ్రీ పంచమ సిద్ధలింగేశ్వర స్వాముల వారితో పాటు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కొండయ్య, అన్ని పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం గోశాల నిర్వాహకులు కొడంగల రఘుప్రసన్న భట్ సోదరులు మాట్లాడుతూ సనాతన ధర్మంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత ప్రాశస్త్యం కలిగినదిగా గోమాతను పూజిస్తారని అన్నారు. గోపూజ చేస్తే సకలదేవతల పూజ చేసినంత ఫలితం లభిస్తుందని అన్నారు.ప్రతీ సంవత్సరం కార్తీక శుద్ధ పాడ్యమి రోజున గోశాలలో శ్రీ సూక్త హెూమ సహిత గోవర్ధన పూజ నిర్వహిస్తామని తెలిపారు. గోశాల నిర్వహణ తమ పూర్వ జన్మ సుకృతమని, వందకు పైగా ఆవులను ఈ గోశాలలో సంరక్షిస్తున్నామని అన్నారు. గో ఆధారిత వ్యవసాయం అనేది భారత జాతికి ఆయువు పట్టులాంటిదని అలాంటి అవును పరిరక్షించేందుకు ప్రతీ రైతు ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ఆనాడు శ్రీ కృష్ణుడు కూడా తన బాల్యం మొత్తం గోవుల వద్దే గడిపాడని గోవులను రక్షించబడిన వాడిగా గోవర్ధనుడని ప్రఖ్యాతి గాంచాడని అన్నారు. హెూమం గోవర్ధన పూజ అనంతరం వచ్చిన అతిథులందరికీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవరి మల్లప్ప, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, రాజుల ఆశి రెడ్డి, మహిపాల్ రెడ్డి, చిన్న హనుమంతు, మార్కెట్ డైరెక్టర్ తంగిడి నాగరాజు, డాక్టర్ శ్రీరామ్, అశోక్ గౌడ్, మారుతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక కృషి



ఈసారి 123 కోట్లతో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించగా 82 ఎంఎం సైజు చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. 60 పెద్ద ట్యాంకులు 80 లక్షల చేప పిల్లలు వేయబోతున్నట్లు తెలిపారు. గతంలో చేప పిల్లలు దూరం ప్రాంతాల నుండి వచ్చేవి ప్రస్తుతం మన వనపర్తి జిల్లా నుండి వచ్చాయని తెలిపారు. నారాయణపేట జిల్లా దశ దిశ మారబోతున్నదని రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.అలాగే ధన్వాడకి రోడ్ శాంక్షన్ అయినది అని తెలిపారు. ముదిరాజ్ భవన్ కొరకు కృషి చేస్తానని ముదిరాజులను బిసి డి నుండి బీసీఏ వరకు మార్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని పోతా అని తెలిపారు. 69 జీవో ద్వారా రెండు పెద్ద రిజర్వాయర్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టులు త్వరలో పూర్తి పిచేస్తామని అన్నారు. సొసైటీల సభ్యులు ఇన్సూరెన్స్ చేయించుకునేలా కృషి చేయాలని తెలిపారు.కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ వస్తున్నందున ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్,ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, వైస్ చైర్మన్ కోనంగేరి హన్మంతు, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కాంత్ కుమార్, డైరెకర్లు, మత్స శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖదీర్ అహ్మద్, ఫిషరీస్ జిల్లా అధికారి రెహమాన్, ముదిరాజ్ సంఘం నాయకులు అధ్యక్షు డు మిర్చి వెంకటయ్య,కాకర్ల భీమయ్య, పళ్ళ వెంకట్ రాములు, లక్ష్మీకాంత్, సంజీవ్ ప్రకాశ్, శ్రీకాంత్ సిరి, కాంగ్రెస్ నాయకులు సలీం, సాయిబాబా, మహమ్మద్ ఖురేషి రహమత్ తదితరులు పాల్గొన్నారు

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రామాయంపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణా అవుతుందని తెలిపారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు. మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన గుణాత్మక విద్యకు సోపానాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలందరూ కూడా నాణ్యమైన విద్యద్వారా అభివృద్ధి పథంలోకి రావాలని దానికి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని విద్యార్థులకు లెక్కలు, ఆంగ్లం మీద పట్టు సాధించే విధంగా తర్ఫీది ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులతో 30 నిమిషాలు పాఠ్యాంశాలపై వివిధ ప్రశ్నలు అడగడం వారితో ముచ్చటించడం జరిగింది. ఉపాధ్యాయిని పదినిమిషాలు పాఠం చెప్పించి తర్వాత ఆమెను అభినందించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రం అమలు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని చిన్నారుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అవి ఏఏ దశలల్లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అన్ని బిల్లులు వచ్చాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# ప్రజల భద్రత, సిబ్బంది సౌకర్యం రెండు లక్ష్యాలపై సమగ్ర దృష్టి

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**
**పోలీస్ అవుట్ పోస్ట్ నిర్మాణ పనులను పరిశీలన**



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 22 (జనంసాక్షి)**
జూరాల ప్రాజెక్టు పరిసర ప్రాంతంలో భద్రతా చర్యలను, మరింత బలోపేతం చేయడానికి, అక్కడ నిర్మాణంలో ఉన్న, జూరాల ప్రాజెక్టు పోలీసు అవుట్ పోస్ట్ పనులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు వంటి వ్యూహాత్మక ప్రదేశాల్లో ప్రజల భద్రత మా ప్రధాన ధ్యేయం ఈ అవుట్ పోస్ట్ ప్రజలకు భరోసా చిహ్నం, పోలీసులకు సేవా కేంద్రం కావాలని నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూ డదన్నారు. భవనం బలంగా, ఆధునిక సదుపాయాలతో, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కాంట్రాక్టర్‌కి పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఈ అవుట్‌పోస్ట్ ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పోలీసు సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఎస్పీ పరిశీలన కార్యక్రమంలో ఆత్మకూర్ సీఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, స్వాతి, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా సైకిల్ రేస్‌లో ప్రతిభ చూపిన మనస్వి, గ్నాపికలను అభినందించిన ఎస్పీ



జిల్లా పోలీస్ కార్యాలయంలో వనపర్తి జిల్లా గోపాలపేట మండలంకు చెందిన కానిస్టేబుల్ కూతుళ్ళు,14 సంవత్సరాల లోపు వయస్సు విభాగంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 5 కిలోమీటర్ల రోడ్ స్పీడ్ సైకిల్ రేస్‌లో ద్వితీయ,తృతీయ బహుమతులు సాధించిన పి. మనస్వి ,పి. గ్నాపిక లను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మన వనపర్తి చిన్నారులు మనస్వి, గ్నాపిక లు చూపిన పట్టుదల, కృషి నిజంగా స్ఫూర్తిదాయకం. వారి ప్రతిభ వనపర్తి జిల్లాకు గర్వకారణం మాత్రమే కాదు, పిల్లలందరికీ ప్రేరణ కూడా ఇద్దరూ పోలీసు కుటుంబానికి చెందిన కానిస్టేబుల్ కుమార్తెలు కావడం గర్వంగా ఉందని పోలీసు కుటుంబాల పిల్లలు విద్యా రంగం, క్రీడా రంగంలో ఇలాగే మెరుగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని క్రీడలు కేవలం పోటీలు కాదు వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకాలు. మనస్వి, గ్నాపిక లు చూపిన క్రమశిక్షణ, పట్టుదల ప్రతీ తల్లిదండ్రికి స్ఫూర్తి. వీరి విజయాలు రేపటి భారతదేశానికి క్రీడా శక్తిని గుర్తు చేస్తున్నాయని ఇలాంటి ప్రతిభావంతుల భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఎస్పీ తల్లిదండ్రులు, కోచ్‌ల కృషిని ప్రశంసిస్తూ,వారి మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభినందించారు. ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు,రిజర్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసులు, విద్యార్థినిల తండ్రి నాగరాజు గౌడ్ ఉన్నారు.

# తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి జిల్లా అధ్యక్షులుగా లొట్టి శ్రీను



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(జనం సాక్షి)**
నారాయణపేట జిల్లా అధ్యక్షునిగా తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బి. దుర్గారావు నియామక పత్రం బుధవారం లొట్టి శ్రీనుకు అందజేశారు. ఈ సందర్భంగా లొట్టి శ్రీను (ఎల్.ఎస్) మాట్లాడుతూ 11 బిసి కులాలతో కూడుకున్న తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి జిల్లా అధ్యక్షులుగా నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు జిల్లాలో తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి ని అభివృద్ధి పరచడానికి అహర్నిశలు కృషి చేస్తూ నా వంతు ప్రయత్నిస్తానని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బి. దుర్గారావుకు, ప్రధాన కార్యదర్శి కే. యుగంధర్‌కు, రాష్ట్ర కార్యదర్శి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సమన్వయకర్త వన్నెం శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కళాశాలలో తాగునీటి వసతి ఏర్పాటు




**గట్టు,అక్టోబర్ 22 (జనం సాక్షి)**
గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సందర్శించిన గద్వాల్ రవీంద్ర ఉన్నత పాఠశాల 1988–89 టెన్త్ క్లాస్ బ్యాచ్ వారి యొక్క మిత్రుడు క్రీస్తు శేషులు శ్రీ వీర శేఖర్ గారి జ్ఞాపకార్థంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు విద్యార్థులకు పదివేల రూపాయల ఖర్చుతో తాగునీటి వసతిని కల్పించినందుకు కళాశాల అధ్యాపకులు వారిని సన్మానించి వారి సేవలందించినందుకు కళాశాల తరపున ప్రత్యేకమైన అభినం దనలు తెలియజేశారు. అదేవిధంగా వారు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలోబషీర్,అహ్మద్,వెంకటే రాములు, రంగారెడ్డి, నూర్ సలాం ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్ రెడ్డి మరియు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాల విద్య లక్ష్యాలను నిర్దేస్తుంది

**- డిఐఈఓ హృదయ రాజు**



**మల్దకల్ అక్టోబర్ 22 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు వెల్కమ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ప్రిన్సిపాల్ కృష్ణ వహించగా ముఖ్య అతిథులుగా డిఐఈఓ ఎం హృదయ రాజు హాజరు కాగా, ప్రత్యేక ఆహ్వానితులుగా గద్వాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరన్న, ఏఓ హరిలాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హృదయ రాజు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రణాళి కతో చదవాలని సూచించారు. సెకండ్ ఇయర్ స్టూడెంట్స్,ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ కు కళాశాలలో స్నేహపూర్వకంగా ఉంటూ అన్ని విధాల సహకరిస్తూ మార్గదర్శకంగా ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ కళాశాల ఈ ఇయర్ నిర్దేసుంచుకున్న లక్ష్యాలను తెలియ చేసి విద్యార్థులు రెగ్యులర్‌గా కళాశాలకు వచ్చి క్రమ శిక్షణతో ఈ కళాశాల అనుభవ అధ్యాపకుల సహకారంతో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా గతంలో ఈ కళాశాలలో పనిచేసిన అధ్యాపక బృందాన్ని ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నర్సింహులు, రామాంజనేయులు గౌడ్,గోవర్ధన్ శెట్టి,భాగ్యలక్ష్మి, మాధురి, రాఘవేంద్ర,శ్రీకాంత్,సుధాకర్,నీలవేణి,రంగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



## కృష్ణ చెక్ పోస్టు ఎత్తివేసిన అధికారులు

**కృష్ణ, అక్టోబర్ 22 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు బుధవారం సాయంత్రం కర్ణాటక సరిహద్దులోని మండలం పరిధిలోని 167 కృష్ణ ఆర్టీఓ చెక్ పోస్టును అధికారులు ఎత్తివేశారు.చెక్ పోస్టు వద్ద బోర్డు,బారికేడ్లను తొలగించారు.అక్కడి సిబ్బందిని ఇతర శాఖలకు బదిలీ చేయనున్నారు.

## పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

**- ఎస్సై కే.రాణి**




**వీపనగండ్ల, అక్టోబర్ 22 (జనం సాక్షి**
వీపనగండ్ల మండల కేంద్రంలో దీపావళి పండుగ సందర్భంగా సాంప్రదాయ బద్దంగా జరుపుకునే గంగమ్మ జాతర పండగను ప్రజలం దరూ ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని స్థానిక సంతోషంగా జరుపుకోవాలని స్థానిక ఎస్సై కే.రాణి అన్నారు. జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత నిఘా ఏర్పాటు చేశామని అన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

**- పశు వైద్యాధికారి శ్యాంసుందర్**

**వెల్దండ అక్టోబర్ 22 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని మూగజీవాల సీజనల్ వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్ పేర్కొన్నారు. బుధవారం వెల్దండ మండలంలోని కుప్పగండ్ల, బైరాపూర్ గ్రామాలలోని పశువులకు గాలికుంటు వ్యాధి రోగ నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యాంసుందర్, పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, గోపాల మిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్ రైతులు విష్ణు, భరత్, చెన్నయ్య గౌడ్, రవి, రవీందర్ రెడ్డి, నారయ్య పాల్గొన్నారు.

# బీరప్ప స్వామి ఆలయంలో పూజలు

**- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన గ్రామస్తులు**

**వట్టిపల్లి అక్టోబర్ 22 (జనం సాక్షి)**
వట్టిపల్లి మండల పరిధిలోని బూత్పూర్లో బుధవారం గొల్ల కురుమల కులదేవుడైన బీరప్ప స్వామికి గ్రామ ప్రజలు నూతన పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రజలు భాజ భజంత్రీలతో ఊరేగింపు చేశారు. గ్రామ ప్రజలను, పాడి పంటలను సమృద్ధిగా పండాలని బీరప్ప స్వామిని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో గ్రామంలోని గొల్ల కురుమల, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**వెల్దండ ఎస్సై కురుమూర్తి**

**వెల్దండ అక్టోబర్ 22 (జనంసాక్షి) :**
మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని వెల్దండ ఎస్సై కురుమూర్తి అన్నారు. బుధవారం పోలీస్ వారు ఎన్ఫోర్మెంట్ విధులలో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ ముందర నేషనల్ హైవేపై వాహనాలు తనిఖీ చేయుచుండగా జడ్చర్ల మండలం పెద్ద ఆదిరాల చిన్న ఆదిరాల గ్రామానికి చెందిన చింతకింది నరసింహ వయసు 50 సంవత్సరాలు, అను వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ వస్తుండగా అతనిని వెల్దండ పోలీసు వారు ఆపి అతనికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా అతను టెస్టులో దొరికిపోయాడు. అనంతరం ఈ వ్యక్తిని ఈరోజు 22-10-2025 రోజున కల్వకుర్తి కోర్టు నందు ప్రవేశపెట్టగా గౌరవ జడ్జి జాద కావ్య గారు అతనికి రెండు రోజులు సాధారణ జైలు శిక్ష, 600/- రూపాయల జరిమానా విధించారని వెల్దండ ఎస్సై కురుమూర్తి తెలిపారు.



## కన్నుల పండుగగా సుదర్శన హెూమం

**శివ్వంపేట అక్టోబర్ 22 జనంసాక్షి :** శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులోని దట్టమైన అటవీ ప్రాంతంలో స్వయంభూ వెలసిన శ్రీ లక్ష్మి నృసింహా స్వామి వారి దేవాలయంలో స్వామివారి జన్మనక్షత్రం స్వాతిని పురస్కరించుకొని లక్ష్మీ నారసింహస్వామి వారి క్షేత్రంలో ప్రతిమాసం నిర్వహించే శ్రీ సుదర్శన లక్ష్మీనారసింహస్వామి హెూమం బుధవారం భక్తుల సమక్షంలో ప్రముఖ వేద పండితులు వైభవంగా నిర్వహించారు. స్వామి వారి జన్మ నక్షత్రం రోజున జరిపిన ఈ సుదర్శన యాగానికి వివిధ ప్రాంతాల నుంచే కాకుండా హైదరాబాద్ నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై దేవాలయం లో స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. యాగ్నికులు సముద్రాల నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఈ సుదర్శన యాగాన్ని అత్యంత నియమ నిష్ఠలతో అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శశిధర్, ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ, పూజారి విద్యాకర్ చారి, జూనియర్ సహాయకులు నరసింహ రెడ్డి లతో పాటు జంట నాగరాలతో పాటు వివిధ ప్రాంతాల తరలివచ్చిన వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## శివ్వంపేట ఆర్ఐగా అనిత

**శివ్వంపేట అక్టోబర్ 22 జనంసాక్షి:**



మండల కేంద్రమైన శివ్వంపేట తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం శివ్వంపేట ఆర్ఐ 2గా, సిహెచ్. అనిత బాధ్యతలు స్వీకరించారు. ఇదువరకు ఆమె నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన అనిత, ప్రమోషన్ పై శివ్వంపేట ఆర్ఐగా బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమకు సహకరించాలని, తన పరిధిలో రెవెన్యూ ఫరంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## అత్యాచార ఘటనలో పోక్సో కేసు నమోదు

**మాగనూర్ అక్టోబర్ 22 (జనం సాక్షి)**

మండలంలోని ఉజ్జెల్లి గ్రామానికి చెందిన నాగపోల్ల పరమేశ్వర్ రెడ్డి(24) పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు. ప్రైవేటు ఉద్యోగం చేస్తూ అదే గ్రామానికి చెందిన ఒక అమ్మాయిని మైనరు బాలికగా ఉన్నప్పుడు ఆమెపై అత్యాచారం చేసినాడనీ తెలిపారు. అందుకు అతనిపై ఫోక్సో,అత్యాచారం చట్టాల కింద కేసు నమోదు చేసి బుధవారం అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## పేట, మక్తల్‌లలో పత్తి కొనుగోలు ఏర్పాటు చేయాలి

### - మంత్రికి బికేఎస్ వినతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(జనం.సాక్షి):**

పత్తి కొనుగోలు కేంద్రాలను నారాయణపేట మక్తల్‌లో సిసిఐ కేంద్రాలు ప్రారంభించా లని రాష్ట్ర మంత్రి శ్రీహరికి బైక్ ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. బుధవారం నారాయణపేట మండలం లింగంపల్లికి వచ్చిన మంత్రి శ్రీహరిని కలిసి విన్నవించారు. మక్తల్ నుండి నారాయణపేటకు రావాలంటే 30, కిలోమీటర్లు రైతుకు దూరము ఉన్నది రైతుకు రవాణా సౌకర్యం ఇబ్బంది అవుతుంది మంత్రి జిల్లా కలెక్టర్కు ఎమ్మెల్యే పరిణికా రెడ్డి శ్రద్ధ తీసుకుని సీసీఐ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సహకరించాలని ఆదేశాలు ఇచ్చారు.



# కుర్చి ఖాళీ



ప్రతినెల వేలాది నుంచి లక్షల రూపా యల్లో ప్రజాధనం నుంచి జీతాలు తీసుకుంటూ, కొందరు అధికారులు వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని సామాన్యులు సైతం బహిరంగ విమర్శలు చేస్తున్నారు. బుధవారం ప్రతినిధి జరిపిన మండల ముఖ్య కార్యాలయాల సందర్శనలో ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. ప్రభుత్వ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పాలన విషయాలలో సహకారం అందించాలి, అంతే కాదు, ప్రస్తుతం కింది స్థాయిలో ప్రజాప్రతినిధులు లేరు గనుక అభివృద్ధి కార్యక్రమాలు సైతం ఈ అధికారులే నిర్వర్తించాల్సి ఉంది. అధికారులు ఇంకా మొద్దు నిద్రలోనే విహరిస్తున్నారు. 10:50 గంటలకు తహసిల్దార్ కమలాద్రి, 10:52 గంటలకు ఉప తహసిల్దార్ షఫీయోద్దీన్, 11 గంటల 6 నిమిషాలకు ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, 11 గంటల 7 నిమిషాలకు మండల పంచాయతీ అధికారి తిరుపతి రెడ్డి లు వారి కార్యాలయాలకు వచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ఏపీవో అనిల్ కుమార్ 12 గంటల వరకు కూడా పత్తా లేదు. అనిల్ కుమార్ గురించి ఆరా తీయగా పిల్లుట్ల గ్రామంలో తనిఖీలో ఉన్నారు, బైక్ పైన కార్యాలయం వస్తున్నారని వారి సిబ్బంది చెప్పడం జరిగింది. సామాన్య వ్యక్తులు ఏదైనా పనిమీద కార్యాలయాలకు వస్తే కూడా వారి పట్ల దూరుసుగా ప్రవర్తించడం, లేదంటే రేపు రా పో, చూసుక పో అంటూ సమాధానాలు ఇస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

## కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర పొందండి



**చిన్నశంకరంపేట అక్టోబర్ 22 (జనం సాక్షి)**

రైతులు కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలోనే కొను గోలు చేయాలనితాసిల్దార్ మాలతి అన్నారు. బుధ వారం మండలంలోని గవ్వలపల్లిలో సహకార సంఘం ద్వారా వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభిం చిన అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తారని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో దీనివలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, అదేవిధం గా వరి ధాన్యం కొనుగోలు చేసిన రెండు నుంచి మూడు రోజులలోపే రైతుల ఖాతాలో డబ్బులు జమ వుతున్నాయని, వరి ధాన్యానికి మద్దతు ధర 2388 రూపాయలను అందిస్తారని, అలాగే సన్న వడ్లు పండించే రైతులకు అదనంగా 500 బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ చెన్న గౌని కృష్ణ గౌడ్, యాదవరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, సీఈవో బాలకృష్ణయ్యలు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా రాగి జావా, నోట్ పుస్తకాల పంపిణీ



**అల్లాదుర్గం అక్టోబర్ 22 (జనంసాక్షి) :** అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా అల్పాహారంలో భాగంగా రాగి జావా అందించే కార్యక్రమాన్ని కళాశాలలో బుధవారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య తన సొంత ఖర్చులతో విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో భాగంగా రాగి జావా ఓట్స్ , మక్కా గట్క, జొన్న గట్కా, వంటి ఉప ఆహార పదార్థాలను తన స్వంత కర్చులతో అందిస్తానని తెలిపారు, విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు హాజరై బాగా చదువుకోవాల ని వారి ఆకలి కొంత తీర్చాలని ఉద్దేశంతో తన వంతు సహకారం అందిస్తున్నానని ప్రిన్సిపాల్ తెలి యజేశారు. ముఖ్యఅతిథిలుగా లైన్స్ క్లబ్ ఇంటర్నే షనల్ అల్లాదుర్గం శాఖ ప్రధాన కార్య దర్శి బ్రహ్మం, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు పవిత్ర లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థుల కు ఉచితంగా నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహారెడ్డి, శ్యామ్ రావు శివకుమార్, రవీందర్, ప్రవీణ్ కుమార్, సిబ్బంది జ్ఞానేశ్వర్, అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న పిచ్చికుక్కలు..

### - 9 మందికి గాయాలు



**చారకొండ, అక్టోబర్ 22 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని శిరసనగండ్ల గ్రామంలో పిచ్చికుక్కల దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రజలు బయటకు రావాలంటే బెంబేలెత్తుతున్నారు. ఏ మూల నుండి ఏ కుక్క దాడి చేస్తుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయాందోళనలకు గురవుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన వారి నుంచి ఎలాంటి స్పందన లేక పోగా కుక్క కాట్ల బారిన పడుతున్నారు. ఈ దాడిలో 9 మందికి గాయాలయ్యాయి. బాధి తులు స్థానిక హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో మనుషులతో పాటు కోళ్లపై కూడా దాడులు చేస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. వీధి కుక్కల బెడద భరించలేనంతగా పెరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. నిత్యం ఏదో ఒక వీధిలో ఎవరో ఒకరు కుక్క కాటుకు గురి అవుతున్నారు. పిల్లలు పెద్దలు ఆడ మగ అని తేడా లేకుండా కనిపించిన వారిని కనిపించిన చోట వీధి కుక్కలు వెంటపడుతూ కరుస్తూనే ఉన్నాయని గ్రామస్తులు భయంతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పిచ్చి కుక్కల నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు నిరసన గండ్ల గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చలమోని కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు కామోజీ శ్రీకాంత్, నారాయణ చంద్రారెడ్డి, మల్లేష్, నరేష్ యాదవ్, శరత్, ఇర్లపల్లి పెద్దిరాజు, మోహన్, గ్రామస్తులు, వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల,మద్దూరు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్




**చేర్యాల/మద్దూరు (జనంసాక్షి) అక్టోబర్ 22 :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమంలో భాగంగా చేర్యాల సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో పోలీస్ యంత్రాంగం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది వివిధ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పోలీస్, స్టేషన్ ఫంక్షన్ చట్టాలు అమలుపరుస్తున్న తీరు, కేసులు నమోదు, నేరస్తులను పట్టుకోవడం, ప్రజల ధన,మాన ప్రాణ రక్షణకు తీసుకుంటున్న చర్యలు, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై, జరుగుతున్న సైబర్ నేరాలు, పోలీస్ స్టేషన్లో ఉన్న వివిధ గదులు, సీసీ కెమెరాలు ఫంక్షన్, డయల్ 100 ప్రాముఖ్యత, బ్లూ కోర్స్, పెట్రో కార్, పోలీసుల ముఖ్య విధులు తదితర అంశాలపై, పోలీసులు ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ, సీఈఆర్ ద్వారా ఫోన్లో రికవరీ,కమ్యూనికేషన్ విహెచ్ఎఫ్ సెట్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నవీన్, మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**- తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా ,వినతి**

**అమీన్పూర్, అక్టోబర్ 22 (జనం సాక్షి)**

మండలంలోని అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం సీనియర్ నాయకుడు నాయిని నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం అమీన్పూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్పూర్ మండలం,పట్టణంలో వేలాదిమంది అసంఘటిత కార్మికులు గత అనేక సంవత్సరాలుగా స్థానికంగా నివాసం ఉంటున్నారని అన్నారు. పారిశ్రామిక ప్రాంతమైనందున అనేక పరిశ్రమలలో కాంట్రాక్టు కార్మికులుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని గుర్తు చేశారు. భవన నిర్మాణ కార్మికులు ఆటో, ట్రాక్టర్, ప్రైవేట్ బస్ డ్రైవర్లు, ఇండ్లలో పని చేసేవాళ్లు, మట్టి పని చేసే వాళ్ళు, ప్రైవేటు స్కూళ్లలో, హాస్పిటల్స్ లో, షాపింగ్ మాల్స్‌లో ఇలా అనేకమంది కార్మికులు ఉన్నారని అన్నారు. చాలీచాలని జీతాలతో విద్య వైద్యం ఖర్చులు భరించలేక ఆర్థికంగా వెనుకబడి నీకు ఇబ్బందులకు గురవుతూ జీవనం సాగిస్తు న్నారని అన్నారు. గత ప్రభుత్వ ఉన్నప్పుడు, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అనేకమంది అర్హులైన పేదలు ఇంటి స్థలం కోసం, ఇందిరమ్మ ఇళ్ల కోసం, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ప్రభుత్వ




కార్యాలయాల్లో దరఖాస్తులు ఇచ్చామన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో దాదాపు 5 వేలకు పైన ఇండ్లు నిర్మించి ఉన్నాయని కానీ స్థానికులు ఎవరికీ ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రతినిధులు స్థానికంగా నివాసం ఉంటున్న అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సత్తిబాబు, జిలాని, సునీత, పద్మావతి, మల్లేశ్వరి, సుజాత, లావణ్య, యాదయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలి



**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి**

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 22 :** విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం చేర్యాల పట్టణంలోని స్థానిక కార్యాలయంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. త్వరితగతిన విద్యాశాఖకు మంత్రిని నియమించి విద్యార్థుల డిమాండ్ ను నెరవేర్చాలని డిమాండ్ నెరవేర్చాలని, గత నెల రోజుల నుంచి సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు రావడంలేదని, వారికి తగిన మౌలిక వసతులు కల్పించాలని,విద్యారంగాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వాలు కూలిపోయాయని మీకు అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి చేర్యాలతాడూరు భరత్ కుమార్,డివిజన్ నాయకులు ఎర్రబోసు ఆదిత్య,ఎండి అక్రమ్, రవీందర్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు

**- జడ్చర్ల ఎక్సైజ్ సీఐ విప్లవ రెడ్డి**

**జడ్చర్ల, అక్టోబర్ 22 (జనంసాక్షి):** మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకు మించి విక్రయిస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని జడ్చర్ల ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విప్లవ రెడ్డి బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు జడ్చర్ల సర్కిల్ పరిధిలో 26 మద్యం దుకాణాల్లో విచారణ చేశామని ఎక్కడ అమ్మిన దాఖలాలు లేవన్నారు. ఎక్కడైనా అధిక ధరలకు విక్రయించినట్లు తెలిస్తే జడ్చర్ల సిఐ సెల్: 9030019943, జిల్లా ఎక్సైజ్ అధికారి 8712658861 నెంబర్లకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అదే విధంగా నాటు సారా, గంజాయి ఎక్కడైనా విక్రయించి నట్లు తెలిసిన కేసులు నమోదు చేస్తామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయాలి

**- ఎంపిడిఓ చంద్రశేఖర్**

**అల్లా దుర్గం అక్టోబర్ 22 (జనంసాక్షి )**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గం లోని బుడగ జంగాల కాలనీలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి మార్క్ ఔట్ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలకిషన్ ,మండల కిసాన్ సెల్ నాయకులు, బేతయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ హౌస్‌లో ముఖాముఖి




**పాపన్నపేట, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** అధికారులు నిర్వహిస్తున్న విధుల గూర్చి ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానిక ఠాణా సందర్శనకు వెళ్లగా శాంతి భద్రతల పట్ల అవగాహన కల్పించారు. రిసెప్షన్ కేంద్రం, ఎస్ఐ, రైటర్ గది,లాకప్ తో పాటు అధికారులు వాడే ఆయుధాలపై విద్యార్థులకు ముఖాముఖిలో వివరించారు. కమ్యూనికేషన్ (వైర్ లెస్ సెట్)తో విద్యార్థులను అ పరికరాలతో సంబంధిత అధికారులతో మాట్లాడించారు. 1999లో ఈ ఠాణాను నక్సలైట్లు పేల్చివేసి ఐదుగురు రక్షక భటుల ప్రాణాలను బలిగొన్నందున స్మారకస్థూపం నిర్మించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,పోలీసు సిబ్బంది దేవిదాస్, ఉపాధ్యాయులు గిర్ని అంజాగౌడ్,రమేష్, విశ్వనాథ్, మహమూద్ తదితరులు ఉన్నారు.

# పరామర్శించిన మాజీ సర్పంచ్ ఉదయకుమార్



**మానవపాడు, అక్టోబర్ 22 (జనం సాక్షి) :** అలంపూర్ నియోజకవర్గం..జూలేకల్ గ్రామానికి చెందినటువంటి బి మద్దిలేటి కుమారుడు బి మధు బుధవారం ఉదయం తమ పొలానికి కరెంట్ రావడం లేదని తన పొలానికి సంబంధించిన ట్రాన్స్ ఫార్మర్ దగ్గర వెళ్ళి కరెంట్ షాక్ కు గురి కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జూలేకల్ మాజీ సర్పంచ్, మరియు ప్రస్తుత భీమ్ ఆర్మీ అధ్యక్షుడు ఎ. ఉదయ్ కుమార్ విషయం తెలుసుకున్న వెంటనే కర్నూలు కు వెళ్ళి,మధు ను పరామర్శించడం జరిగినది..మరియు ఆయన ఆరోగ్య క్షేమాలను తెలుసుకొని మరింత మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లకు మాజీ సర్పంచ్ ఉదయ్ కుమార్ తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.. మధు క్షేమంగా ఇంటికి రావాలని ఆయన కోరుకుంటున్నాను అని ఉదయ్ కుమార్ తెలిపారు.

# జీపిఓలకు అవగాహన సదస్సు



**కృష్ణ, అక్టోబర్ 22 (జనం సాక్షి):** కృష్ణ మండలం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం విజయలక్ష్మి ఆధ్వర్యంలో జీపిఓలకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిపిఓలు పిఎం ఆవాస్ యోజన పతాకంలో అందరు లాగిన్ చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తదితరులు, జిపిఓలు పాల్గొన్నారు.

# చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు



చెరువు, కుంటలు ఉన్నాయన్నారు. 2005 - 06లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి సహకారంతో సింగూర్ కాల్వ ఇవ్వడం వల్ల 40 వేల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు. నియోజక వర్గంలో వరి, పత్తి పంటలు అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తారన్నారు. జిల్లాలో సాగు నీటి వ్యవస్థకు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)మాధురి, అందోల్ ఆర్డీవో పాండు, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మెహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు సురేందర్ గౌడ్, చిట్టుబాబు, కళాలి రమేష్ గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత ఆడెపు చంద్రయ్యను పరామర్శించిన కొమ్మూరి



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 22 :** జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బుధవారం చేర్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ దేవస్థానం చైర్మన్ ఆడెపు చంద్రయ్య ఇటీవల కంటి సంబంధిత ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారి స్వగృహంలో కలిసి పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరితగతిన పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకుల ఆరోగ్యం, సంక్షేమం మన అందరి బాధ్యత అని అన్నారు. ఆడెపు చంద్రయ్య త్వరగా పూర్తిగా కోలుకుని తిరిగి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరుబయట మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**- మాగనూరు ఎస్సై అశోక్ బాబు**

**మాగనూరు అక్టోబర్ 22 (జనం సాక్షి) :** ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ఆరుబయట మద్యం సేవించే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్సై అశోక్ బాబు హెచ్చరించారు. బుధవారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. తనిఖీల్లో 1 డ్రంకన్ డ్రైవ్ కేసు, 4 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు.



# వైభవంగా పాగుంట వెంకన్న స్వామి రథోత్సవం

**మల్దకల్ అక్టోబర్ 22 (జనంసాక్షి)**
కె.టి దొడ్డి మండల పరిధిలోని శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దేవాలయంలో స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రథోత్సవాన్ని పూజలు నిర్వహించి స్వయంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా రథోత్సవాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జోగు ళాంబ గద్వాల జిల్లాలోని శ్రీ పాగుంట లక్ష్మీ వెంక టేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు తెలంగాణలో జాతర్ల సందడి మొదలైంది.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రైతులందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతు లతో పాడి పంటల తో కళకళాలడాల ని నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడ్ని



ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హను మంతు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఆలయం కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రామి రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్,మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,మాజీ సర్పంచ్ ఆంజనేయులు నాయకులు ఉరుకుంద, నవీన్ రెడ్డి, ఆలయ ఈవో పురేందర్ పాల్గొన్నారు.

# పురాతన వీరభద్ర ఆలయాన్ని దర్శించుకున్న డిసిఎస్ఓ



**జనం సాక్షి/ కొల్చారం**
కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యా నందం బుధవారం మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లోని పురాతన వీరభద్ర ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వయంగా ఆకాశ దీపాన్ని వెలిగించి జ్యోతి దర్శనం చేసుకున్నారు. కార్తీక మాసం నెలరోజుల పాటూ ఆలయ ప్రాంగణంలో ఆకాశ దీపాన్ని వెలిగించాలని పూజారిని కోరారు. ఈ నెల రోజులపాటు జ్యోతి ప్రజ్వలనకు కావలసిన నూనె తదితర సామాగ్రిని తానే స్వయంగా అందిస్తానని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పురాతన ఆలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

వీలు చిక్కినప్పుడు మళ్లీ వీరభద్రుడి దర్శనం చేసుకుంటానన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అధికారుల్ని శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారి తమ గ్రామంలోని పురాతన ఆల యాన్ని గుర్తించి దర్శించుకోవడం సంతోషకర మని, ఇది తమ గ్రామానికి వచ్చిన ప్రత్యేక గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ర్యాగల్ల ఆనంద్, శ్రీధర్ గౌడ్, చౌరి గారి భాస్కర్, ర్యాగల్ల శ్రీనివాస్, నితిన్ తదితరులు ఉన్నారు.

# సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు

రైతుల సంక్షేమం దృష్ట్యా పత్తి కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించా మని తెలిపారు. పత్తి క్వింటాలుకు 8,110 కనీస మద్దతు ధర అందించబడుతుందని పేర్కొన్నారు. రైతులు బారులు తీరకుండా సౌకర్యంగా పత్తి అమ్ముకునేందుకు 'కిసాన్ యాప్'ను ప్రారంభించామని చెప్పారు.



ఈ యాప్ ద్వారా రైతులు కొనుగోలు కేంద్రానికి వెళ్లే సమయాన్ని ముందుగానే బుక్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. రైతులకు యాప్ వాడకంపై పూర్తి అవగాహన కల్పించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి ఉత్పత్తిలో నారాయణపేట జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉందని పేర్కొంటూ, జిల్లా రైతుల కృషిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆర్ సదా శివారెడ్డి, వైస్ చైర్మన్ కోణంగేరి హనుమంతు అధికారులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: ఎస్సై నవీద్



**కృష్ణ, అక్టోబర్ 22 (జనం సాక్షి):** పోలీస్ అమరవీరుల సంస్మరణలో (పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా కృష్ణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్యేశించి ఎస్సై నవీద్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందు బాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెం ట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై విధ్యార్థిని, పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురి ంచి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఊదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిం దన్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణా మాలపై అవగహన పెంచుకోవాలన్నారు.విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుం ది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ కుటుంబానికి రూ. కోటి చెక్కును అందజేసిన ఎస్పీ





**నాగర్ కర్నూల్, అక్టోబర్ 22(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీసు నందు ఇటీవల రోడ్డు ప్రమాదాలలో మరణించిన టువంటి పెద్దకొత్తపల్లికి చెందిన 2009 బ్యాచ్ కానిస్టేబుల్ మహేందర్ కుటుంబానికి నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సమక్షంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సునీత మరియు ఎస్బిఐ అచ్చంపేట బ్రాంచ్ మేనేజర్ సయ్యద్ ఉసేన్ భాష, పోలీసు శాలరీ ప్యాకేజీ లో అకౌంట్ ఉన్నందున కోటి రూపాయలు భార్య అంజలికి ఇవ్వడం జరిగింది. అలాగే 1000 ఇన్సూరెన్ కింద తల్లి నిరంజనమ్మ కి 20 లక్షల చెక్కును ఎస్పీ సమక్షంలో అందచేయడం జరిగిందని రీజినల్ మేనేజర్ సునీత తెలిపారు. జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరూ ఈ ఇన్సూరెన్సును పక్కాగా చేసుకొని ఉండాలని జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు. జనరల్ పబ్లిక్ కూడా ఈ యొక్క ఇన్సూరెన్సును చేసుకుంటే మనకు ఏమైనా జరగరాని జరిగితే మన ఫ్యామిలీ రోడ్డు బారిన పడకుండా ఉంటుందని జిల్లా ఎస్పీ సూచనలు చేశారు. ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సునీత ఎలాంటి ఇన్సూరెన్స్ పాలసీలు చేసిన పది రోజులలో అమౌంట్ క్లైమ్ చేసే విధంగా ఈ పాలసీలను రూపొందించామని తెలిపారు.

# కొమరం భీమ్ "జల్, జంగిల్, జమీన్" ఒక జీవన తత్వం

- భీమ్ తత్వం, నినాదం గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచింది
- ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. గీతాంజలి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధాకర్





**నాగర్ కర్నూల్, అక్టోబర్ 22(జనంసాక్షి):** కొమరం భీమ్ "జల్, జంగిల్, జమీన్" ఒక జీవన తత్వం అని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజనుల పోరాటాల స్థానం ఎంతో కీలకమైనదని, ఆదివాసీల ఉత్కంఠ, ప్రగతి కోసం చేసిన పోరాటాలు, కొన్ని శతాబ్దాల కాలం గడిచినా, అధికారిక చరిత్రలో ఎక్కువగా చోటు పొందలేకపోయాయని అన్నారు. అయితే, తెలంగాణలో కొమరం భీమ్ జీవితం, అతని తత్వం, ఆయన నినాదం గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచిందని తెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆద్వర్యంలో బుధవారం ప్రభుత్వ డిగ్రీ పీజీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాల లో కొమరం భీమ్ జయంతి సందర్భంగా సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డా. గీతాంజలి మరియు ముఖ్య వక్తగా తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధాకర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ1901 లో అక్టోబర్ 22 రోజున ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) లోని సంకెపల్లి గ్రామం లో గోండు తెగకు చెందిన తండ్రి కొమరం చిన్నూ, తల్లి సొంబాయి దంపతులకి కొమరం భీమ్ జన్మించాడని అన్నారు. అతని బాల్యం పేదరికం, సామాజిక అన్యాయంతో నిండింది. తన కుటుంబం, ఇతర గిరిజనులు నిరంతర అణచివేతకు గురవుతుండగా, భీమ్ ఈ అసహ్యామైన పరిస్థితుల్ని ఎదుర్కొన్నారని, నిజాం పాలనలో అడవి అధికారులు, జమీందార్లు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారని తెలిపారు. అధికారుల వలన తండ్రి మరణం భీమ్ మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించిందని అన్నారు. అక్కడి నుంచే ఆయన ప్రజా పోరాటం ప్రారంభమైందని వివరించారు. భీమ్ యొక్క మొదటి తిరుగుబాటు, తన కుటుంబం భూమి కోల్పోయి కెరమెరి ప్రాంతానికి వలస వెళ్ళిన తర్వాత జరిగిందని, అక్కడ కూడా జమీందారీ వ్యవస్థ తన పిరికివంతుల పాలన కొనసాగించిందని, భీమ్ అప్పటి న్యాయవిరుద్ధ పరిస్థుతులపై తిరుగుబాటు చేసి, తాను నమ్మిన విలువల కోసం పోరాటం మొదలు పెట్టాడు. ఆయన ఉద్యమం ఎటువంటి విరోధం, భయాన్ని తలపెట్టకుండా, ఒక నమ్మకం, ఆశతో సాగిందని అన్నారు. అస్సాం టీ తోటల్లో పని చేస్తూ పన్నుల నుంచి విముక్తి కోసం, కార్మికుల హక్కులపై అవగాహన పెంచుకున్న భీమ్, తిరిగి తన స్వస్థలానికి వచ్చి గిరిజనుల అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మొదలుపెట్టాడని, ఆయన ఏకైక లక్ష్యం గిరిజనుల జీవితంలో ఆత్మగౌరవం, స్వేచ్ఛను తీసుకురావడం,అందుకే, 1930లో నిజాం పాలనకు వ్యతిరేకంగా "జల్, జంగిల్, జమీన్" అనే నినాదాన్ని ముందుకు నడిపించాడని,ఇది గిరిజనుల పర్యావరణ హక్కులు, భూమి, నీరు, అడవి పట్ల ఉన్న సంబంధాన్ని ప్రతిబింబించిందని తెలిపారు. భీమ్ జీవితం, 21వ శతాబ్దంలో ప్రతి యువతకు మార్గదర్శకం కావాలని,మనం పర్యావరణ మార్పులతో, మౌలిక హక్కుల లేమితో బాధపడుతున్న ఈ కాలంలో, కొమరం భీమ్ నినాదం మరింత ప్రాసంగికంగా మారిందని అన్నారు.ఆయన పోరాటం కేవలం గిరిజనుల హక్కుల కోసం మాత్రమే కాదు, మన అందరి భవిష్యత్తు కోసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ధర్మ, కృష్ణయ్య, కళాశాల అధ్యాపకులు రవీందర్, నరేష్, మల్లేష్, కృష్ణ, సతీష్, దీపిక, మౌనిక, కళాశాల అధ్యాపకులు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు, నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ, మల్లేష్, రమేష్, శివ, భరత్, కీర్తన, లావణ్య ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక మాయం


**జనం సాక్షి /కొల్చారం :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరిట అక్రమ ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అధికారులు స్వాధీనం చేస్తున్నారు. కొల్చారం మండలం పైతర గ్రామ శివారులోని మంజీరా నది నుండి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక తరలింపు పేరిట అధికారుల నుండి అనుమతి తీసుకొని, అనుమతి పత్రాలపై తేదీ మార్పు చేసి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను బుధవారం తహసిల్దార్ శ్రీనివాసచారి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం నుండి కొన్ని ఇందిరమ్మ ఇళ్లకు అనుమతి తీసుకుని, అనుమతికి మించిన సుమారు 60 ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు పంచాయతీ కార్యాలయం వద్ద నిలిపారు. పూర్తిస్థాయి విచారణ జరిపి ట్రాక్టర్ల పై కేసులు నమోదు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక రవాణా జోరుగా సాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## బాలికపై అత్యాచారం కేసులో జీవిత ఖైదు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 22 (జనం సాక్షి) :** మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నేరస్థుడికి జీవిత ఖైదుతో పాటు రూ.10,000/- జరిమానా విధిస్తూ స్పెషల్ పోక్సో కోర్ట్ జడ్జ్ కె. జయంతి తీర్పు నిచ్చినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో మైనర్ బాలికను అపహరించి, అత్యాచారం చేసిన నిందితుడు కోహీర్ మండలం గురజాడ గ్రామానికి చెందిన తలారి లక్ష్మీనారాయణ అలియాస్ చిన్ని, (20) కేసు పూర్వ పరాలు విన్న స్పెషల్ పోక్సో కోర్ట్ జడ్జ్ కె. జయంతి నిందితుడు చేసిన నేర నిరూపణ అయినందున నిందితునికి జీవిత ఖైదుతో పాటు రూ.10,000/- జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో 1 సంవత్సరం కాలం సాదారణ శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. కేసు విచారణలో భాగంగా కృషి చేసిన అధికారులు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.సూరి రెడ్డి , ఎఫ్ ఐ ఆర్ .సురేష్, ఎ.ఎస్.ఐ, జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్, శ్రీ ఎన్.రవి, ఎస్.డి.పి.ఓ, జహీరాబాద్ గణపత్ జాధవ్, ఎస్.డి.పి.ఓ జహీరాబాద్, ప్రస్తుతం ఎస్.హెచ్.ఓ: శ్రీ ఎం.కాశీనాథ్, ఎస్.ఐ, జహీరాబాద్ రూరల్, భరోసా లీగల్ టీమ్, సీడీవో: కె.కృష్ణ గౌడ్, పీసీ 2505, పోక్సో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బి.శంకర్, హెచ్.సీ 1575, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ కె.సత్యనారాయణ, ఎస్.ఐ లకు ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు.

## ప్రజా రవాణాకు ప్రాముఖ్యత

- రూ.45 కోట్లతో అమీన్పూర్ రహదారి విస్తరణ - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్పూర్, అక్టోబర్ 22 (జనం సాక్షి) :** ప్రజా రవాణాకు ప్రభుత్వం ప్రాధాన్యత లేస్తుందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చందానగర్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి బంధం కొమ్మ మీదుగా అమీన్పూర్ మహాత్మా గాంధీ విగ్రహం వరకు రూ.45 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న 150 అడుగుల రహదారి విస్తరణ పనులను ఈ అధికారులు స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందానగర్ అమీన్పూర్ రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. బంధం కొమ్ము పరిధిలో ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న రహదారి విస్తరణ పనుల అంశంలో సమస్యలు ఎదురైన వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులు పూర్తయితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమ ంలో అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, నీటిపారుదల శాఖ డి ఈ రామస్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి,మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.